ChimataMusic.com
Patha Patala Parnasala

# నీ నవ్వు చెప్పింది నాతో.. నేనెవ్వరో ఏమిటో

చిత్రం: అంతం (1992)

పాడినవారు: బాలు

సంగీతం: ఆర్.డి. బర్మన్

గీత రచయిత:

పల్లవి:

నీ నవ్వు చెప్పింది నాతో.. నేనెవ్వరో ఏమిటో

నీ నీడ చూపింది నాలో.. ఇన్నాళ్ళ లోటేమిటో

ఓ లా ల లా లా.. ఓ ఓ లా ల లా లా ల

నీ నవ్వు చెప్పింది నాతో.. నేనెవ్వరో ఏమిటో

నీ నీడ చూపింది నాలో.. ఇన్నాళ్ళ లోటేమిటో

ChimataMusic.com
Patha Patala Parnasala

చరణం 1:

నాకై చాచిన నీ చేతిలో.. చదివాను నా నిన్నని

హో.. నాకై చాచిన నీ చేతిలో.. చదివాను నా నిన్నని

నాతో సాగిన నీ అడుగులో.. చూశాను మన రేపుని

పంచేందుకే ఒకరు లేని బ్రతుకెంత బరువో అని

ఏ తోడుకీ నోచుకోని.. నడకెంత అలుపో అని

చరణం 2:

నల్లని నీ కనుపాపలలో.. ఉదయాలు కనిపించనీ

నల్లని నీ కనుపాపలలో.. ఉదయాలు కనిపించనీ

వెన్నెల పేరే వినిపించనీ.. నడిరేయి కరిగించనీ

నా పెదవిలోనూ ఇలాగే చిరునవ్వు పుడుతుందని
నీ సిగ్గు నా జీవితాన.. తొలిముద్దు పెడుతుందని

<u>చరణం 3:</u>
ఏనాడైతే ఈ జీవితం.. రెట్టింపు బరువెక్కునో
హో.. ఏనాడైతే ఈ జీవితం.. రెట్టింపు బరువెక్కునో

తనువు మనసు చెరిసగమని.. పంచాలి అనిపించునో

సరిగా అదే శుభముహూర్తం.. సంపూర్ణమయ్యేందుకు
మనమే మరో కొత్త జన్మం.. పొందేటి బంధాలకు

ఆ లా ల లా లా.. ఆఅ ఆ.. లా లా ల లా లా
ChimataMusic.com
Patha Patala Parnasala
నీ నవ్వు చెప్పింది నాతో.. నేనెవ్వరో ఏమిటో
నీ నీడ చూపింది నాలో.. ఇన్నాళ్ళ లోటేమిటో